# విశాలాంధ్ర



శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

బుధవారం 13, మార్చి - 2024 4 పేజీలు


## సర్వేపల్లిలో సైకిల్ జోరు

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :** నెల్లూరు వేదాయపాలెం సోమిరెడ్డి నివాసంలో మనుబోలు మండలం వీరంపల్లి పంచాయతీ, లింగారెడ్డిపల్లి గిరిజనకాలనీ నుంచి 10 కుటుంబాలు వైసిపీని వీడి తెలుగు దేశం పార్టీలో చేరారు. మాజీ మంత్రి సోమిరెడ్డి ప్రతి ఒక్కరినీ పేరు పేరునా పలకరించి తెలుగుదేశం పార్టీలోకి ఆత్మీయంగా ఆహ్వానించారు. బోనబోయిన తిరుపాలమ్మ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారిలో ఎల్లంపల్లి రవి,ఎల్లంపలి ్లరమణయ్య, అంకయ్య, మంగమ్మ, వెంకట రమణమ్మ, గడ్డం మీనాక్షి, లలితమ్మ, వెంకయ్య,పెంచలయ్య, రంగయ్య. ఈ

కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గాలి రామకృష్ణా రెడ్డి, గ్రామ అధ్యక్షులు రఘురామయ్య, రాష్ట్ర మైనారిటీ కార్యనిర్వహక కార్యదర్శి అమీర్ బాషా,శ్రీనివాసులు రెడ్డి, మధు, నాగరాజు, రామకృష్ణా, సురేంద్ర, ప్రసాద్ పాల్గొన్నారు.

## నెల్లూరు జిల్లాకు సీఎం అత్యంత ప్రాధాన్యత ఫిషింగ్ హార్బర్ ప్రారంభోత్సవం వాయిదా

**విశాలాంధ్ర-బిట్రగుంట :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బోగోలుమండలం జువ్వల దిన్నెలో మంగళవారం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వర్చువల్గా ప్రారంభించ తలపెట్టిన ఫిషింగ్ హార్బర్ ప్రారంభోత్సవ కార్యక్రమం తాత్కాలికంగా వాయిదాపడింది. గతరెండురోజులుగా జిల్లా ఉన్నతాధికారులు ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినప్పటికీ ముఖ్యమంత్రి కార్యాలయం నుండి అందిన సమా చారం మేరకు కార్యక్రమాన్ని వాయిదా వేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన రాజ్యసభ సభ్యుడు బీదమస్తాన్రావు, కావలి శాసనసభ్యుడు రామిరెడ్డిప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ జిల్లాకు ఇవ్వని ప్రాధాన్యత ముఖ్యమంత్రి నెల్లూరు జిల్లాకు ఇచ్చారన్నారు. అందుకనే ముఖ్యమంత్రి రెండో స్థానంలో ఉన్న విజయసాయిరెడ్డిని జిల్లాకు ఎంపీ అభ్యర్థిగా ఎంపిక చేశాడని తెలిపారు. సీఎంతో సన్నిహిత సంబంధాలు కలిగిన ఎంఎల్ఏ అభ్యర్థిని ఎంపిక చేసి రాష్ట్ర అభివృద్ధికి రెండు బటన్లు ఒకేసారి నొక్కే అవకాశం ప్రజలకు ఇచ్చాడన్నారు ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని వైకాపాను మరొక్కసారి గెలిపించు కోవడంతో పాటు జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈకార్యక్రమంలోప్రజాప్రతినిధులు అధికారులు మత్స్యకార నాయకులు తదితరులు విచ్చేశారు.

## టీడీపీ, బీజేపీ, జనసేన, కూటమికి160సీట్లు ఖాయం

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి ధీమా

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:** సిద్ధం సభలకు జనాలు భారీగా వస్తున్నారని వైసీపీ చెప్పడం వెనక రాజమౌళి గ్రాఫిక్స్ మాయ ఉందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఎద్దేవా చేశారు. గ్రీన్ మ్యాట్ వేసిజనాలు రాక పోయినా వచ్చినట్లు క్రియేట్చేసి చూపిస్తున్నారని అందుకు అద్దంకి సభే నిదర్శనమని ఆయన విమర్శించారు. జగన్ సినిమా క్లైమాక్స్ కు చేరిందని ఓటమి భయంతోగ్రాఫిక్స్ జిమ్మిక్కులు చేస్తున్నాడని మండిపడ్డారు.ఆరో డివిజన్లో నారాయణ తరుపున ఎన్నికల ప్రచారం నిర్వహించిన కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అక్కడ గిరిజనులకు ట్రై సైకిల్లు బట్టలు పంపిణీ చేశారు.అనంతరం ఇంటింటికి వెళ్లి పొంగూరు నారాయణ, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు బిజెపి టిడిపి జనసేన కూటమిని చూసిజగన్ భయపడుతున్నారని ఎద్దేవా చేశారు.వైసిపిహయాంలో ఏపీ 20 ఏళ్లు వెనక్కి వెళ్లిందనిదాన్ని అభివృద్ధి చేయాలంటే తప్పనిసరిగా బిజెపితో పొత్తు అవసరం అని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రయోజనాల కోసంప్రజల సంక్షేమం కోసమేబిజెపితో పొత్తుపెట్టుకున్నామని కోటంరెడ్డి అన్నారుకూటమికి 160 సీట్లు రావడం ఖాయమని, వైసీపీ త్వరలో భూస్థాపితం అవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మేదరమెట్ల సభలో తాము ప్రైవేట్ డ్రోన్ ఎగరేసామనిసీఎం జగన్తో సహా అనిల్ కుమార్ యాదవ్ వంటివారు ప్యాంటుతడుపుకున్నారని వారి గ్రాఫిక్స్ మాయ బయటపడుతుందని వారు భయపడ్డారని విమర్శించారు. సీఎం జగన్ మాయ మాటలు నమ్మి మోసపోవడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా లేరని కోటంరెడ్డి అన్నారు.. రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు వంటి సమర్థవంతమైనముఖ్యమంత్రి అవ్వాలని వెల్లడించారు. నెల్లూరు సిటీ నియోజకవర్గంలో టిడిపి హయాంలో జరిగిన వేల కోట్ల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలంటే నారాయణని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.. నెల్లూరు సిటీని మాజీ మంత్రి అనిల్ కుమార్ నాశనం చేశారని అభివృద్ధి పేరుతో వేల కోట్ల రూపాయల అక్రమాలకు పాల్పడ్డారని దుయ్యబట్టారు. టిడిపి కూటమిని గెలిపించేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా కోటంరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలోషైక్. జహీర్, కొండా ప్రవీణ్, అన్నపూర్ణ,షహీద్, సజీద , రామాదవి, వాసు, వినయ్ విజయ, మల్లికాతదితరులు పాల్గొన్నారు

## గిరిజనుల సొంతింటి కల సాకారానికి చేయూత-మంత్రి కాకాణి

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :** రాష్ట్రంలోఏనియోజకవర్గంలో లేని విధంగా సర్వేపల్లి నియోజకవర్గంలోజగనన్న ఇళ్లు మంజూరైన గిరిజనులకు అండగా ఉండి, సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ఒక్కొక్క ఇంటికి అదనంగా రూ 15 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం నెల్లూరు నగరం డైకాస్ రోడ్డులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో సర్వేపల్లి నియోజకవర్గానికి సంబంధించి జగనన్న ఇంటి నిర్మాణ పథకం క్రింద 84 మంది గిరిజనులకు ఒక్కొక్కరికి రూ.15వేలు చొప్పున 12.60 లక్షలుచెక్కులను మంత్రి పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పేదవాని సొంతింటి కల నెరవేర్చే లక్ష్యంతో గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల మందికి ఇంటి పట్టాల మంజూరుతో పాటు ఇల్లు నిర్మించి ఇస్తున్న ఘనత ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. ఒక్కొక్క కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం 1.80 లక్షల రూపాయలు వంతున ఇంటి నిర్మాణం నిమిత్తం ఆర్థిక సహాయం అందచేసున్నప్పటికీ, సర్వేపల్లి నియోజకవర్గంలో ఆర్థికంగా వెనుకబడిన ఎస్.టి లబ్ధిదారులను గుర్తించి, వారు త్వరగా ఇల్లు నిర్మించుకునేలా అదనంగా దాతలు సహకారం, సిఎస్ఆర్ నిధులతో మరో రూ.15 వేలు ఆర్థిక సహాయం అందచేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు మంత్రి తెలిపారు. సర్వేపల్లి నియోజకవర్గం లోఇప్పటివరకు 3కోట్ల మేర ఆర్థిక సాయం చేసినట్లు



## ఎన్.ఎమ్.సి యోజన" టూల్ తో మంచినీటి సరఫరా పర్యవేక్షణ :మేయర్ స్రవంతి

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :** నెల్లూరు నగర పాలక సంస్థ ద్వారా నగర వ్యాప్తంగా సరఫరా అవుతున్న మంచినీటి నాణ్యత, నిర్వహణను క్షేత్ర స్థాయిలో ఆన్లైన్ విధానంలో పర్యవేక్షించేందుకు వీలుగా "ఎన్.ఎమ్.సి యోజన" అనే మానిటరింగ్ టూల్ ను నూతనంగా ఏర్పాటు చేస్తున్నట్లు మేయర్ స్రవంతి తెలి పారు. కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో నూతన వాటర్ మాని టరింగ్ టూల్ను మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సంద ర్భంగా మేయర్ మాట్లాడుతూ నూతన విధానం ద్వారా సచివాలయ అమెనిటీస్ కార్యదర్శి మంచినీటి కుళాయి కనెక్షన్ల వివరాలను టాక్స్ అసెస్మెంట్ తో అనుసం ధానిస్తూ ఆన్లైన్ లో రేఖాంశం, అక్షాంశ ఆధారంగా పూర్తి వివరాలను నమోదు చేస్తారని తెలిపారు. అదే విధంగా సచివాలయం పరిధిలోని మంచినీటి ప్రధాన వాల్వులు, వాటికి నిర్దేశించిన సమయాలను కూడా పొందుపరుస్తారని వివరించారు. అనంతరం ప్రతిరోజూ క్రమం తప్పకుండా తమ పరిధిలోని అన్ని గృహాలలో సరఫరా అవుతున్న నీటి నాణ్యత, నీటి మొత్తం వివరాలను ఆన్లైన్ లో నమోదు చేస్తారని తెలిపారు. మంచినీటి సరఫరాలో అంతరాయం, ఇతర సమస్యల సమాచారం సంబంధిత ఇంజనీరింగ్ విభాగం అధికారులకు చేరుతుందని, 24 గంటలలో పరిష్కారం అందించేలా చర్యలుతీసుకుంటామనివెల్లడించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కార్పొరేటర్ పొట్లూరి రామకృష్ణ,నగర పాలక సంస్థ ఎస్ఈసంపత్కుమార్, ఈఈ. సంజయ్, డిఈఈలు, ఏఈలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రతా ప్రమాణాలు తప్పక పాటించాలి- సీఈఓ జిజే రావు

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :** భద్రతా ప్రమాణాలను ప్రతి ఒక్కరూ తప్పక పాటించాలని ఆదాని కృష్ణపట్నం పోర్ట్ సీఈఓ జిజే రావు పేర్కొన్నారు. ఆదాని కృష్ణపట్నం పోర్టులో మంగళవారం సాయంత్రం 53వ జాతీయ భద్రత వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కఉద్యోగికార్మికులు తప్పనిసరిగా భద్రత ప్రమాణాలనుపాటించాల్సిన అవసరంఎంతైనా ఉందని భద్రతతోనే జీవితంఆధారపడి ఉంటుందని తెలిపారు. భద్రతపైఎవరుఅశ్రద్ధచేయకూడదని సూచించారు. 1972 నుంచి జాతీయ భద్రత దినోత్సవాలను నిర్వహించుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. పనిచేసే ప్రాంతంలో భద్రత ప్రమా ణాలుపాటించకుండా పనిచేయడం వలన ఉద్యోగులు కార్మికులతో పాటు సంస్థకు మంచిది కాదని మీ భద్రతకు మీరే బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఎం తైనా ఉందన్నారు. భద్రత ఆరోగ్య పర్యావరణ పరిరక్షణ కోసం ఆదాని కృష్ణపట్నం పోర్టు నిరంతరం కృషి చేస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు పోర్టులో నిరంతరం భద్రతపై పర్యవేక్షణ జరుగుతూనే ఉంటుం దన్నారు .ఈ భద్రత వారోత్సవాల్లో భాగంగా వారం రోజులు పాటు పోర్టులో అన్ని విభాగాల్లో భద్రత ఆరోగ్య పర్యావరణం పై అవగాహన సదస్సులు నిర్వహించి ప్రతి ఒక్కరిలో భద్రత ఆరోగ్య పర్యావరణ పై అవగాహన కల్పించడం జరిగిందన్నారు జాతీయ భద్రత వారోత్సవాల్లో భాగంగా భద్రతా అంశాలపై పలు రకాల పోటీలు నిర్వహించి ప్రతిభ చూపిన వారికి సర్టిఫికెట్స్ ను ప్రోత్సకాలను అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో సి ఓ ఓ రాజన్ బాబు ,అడ్మిన్ హెడ్ గణేష్ శర్మ, కార్పొరేట్ అఫైర్స్ హెడ్ జి వేణుగోపాల్, సేఫ్టీ హెడ్ రామకృష్ణ, వివిధ విభాగాల హెచ్ ఓ డి లు ఉద్యోగులు ,కార్మికులు పాల్గొన్నారు.

## గిరిజనుల సొంతింటి కల సాకారానికి చేయూత-మంత్రి కాకాణి

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి తెలిపారు. అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి ఇల్లు నిర్మించుకునేందుకు అవసరమైతే తన సొంత నిధుల నుంచి కూడా ఆర్థిక సహాయం చేస్తామని మంత్రి ఈ సందర్భంగా చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయంతో పాటు అదనంగా అందచేస్తున్న 15 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొనిత్వరగాఇల్లునిర్మించు కోవాలనిమంత్రి ఎస్టిలబ్ధి దారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ఎస్టి గృహ నిర్మాణ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌పిఎఫ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**విశాలాంధ్ర - నెల్లూరు :** నగరంలోని నీలగిరి సంఘంలోని హెబ్రోన్ బిలీవర్స్ అసెంబ్లీస్ చర్చ్ లో మంగళవారం నెల్లూరు జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఈనెల్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ ప్రధాన కార్యదర్శి రెవరెండ్ బి డేవిడ్ దయాసాగర్ మాట్లాడుతూ నెల్లూరు జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్యాత్మికంగా మాత్రమే కాకుండా పాస్టర్లకు భౌతికంగా కూడా ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో కిరణ్ క్లినిక్ మరియు రాఫా ఐ కేర్,ట్రినిటీ హాస్పిటల్స్ వారు పాల్గొన్నారు. ఈ శిబిరంలో డాక్టర్స్ మధు కిరణ్, జయరాజు, హిమబిందు, సుధాకర్ లు పాల్గొని ఆరోగ్యంపై అవగాహన కలిగించి అనంతరం వివిధ రక్త పరీక్షలు, ఈ సి జి, నిర్వహించి ఉచితంగా మందుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షులు ఎస్ శరత్, కోశాధికారి డాక్టర్ ఎస్ భాస్కరయ్య, గౌరవ అధ్యక్షులు రెవ కె సాల్మాన్, పాస్టర్ కోటేశ్వర రావు,రెవ రాజశేఖర్ దాసరి, పాస్టర్ హనోక్, అంతోని, సురేష్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిట్రగుంటరైల్వే స్టేషన్‌లో ఒకే స్టేషన్ ఒకే ఉత్పత్తి' కార్యక్రమం

**విశాలాంధ్ర-బిట్రగుంట :** కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మంగళవారం బిట్రగుంట రైల్వే స్టేషన్ లో ఒకే స్టేషన్ ఒకే ఉత్పత్తి కార్యక్రమం మండల బిజెపి అధ్యక్షుడు నూకసాని శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది దేశాభివృద్ధికి ప్రధాని మోదీ చేస్తున్న కృషిని పలువురు నేతలు ప్రశంసించారు ఈ సందర్భంగా సుదీర్ఘ రైల్వే చరిత్ర కలిగి సువిశాల భూములు కలిగిన బిట్రగుంటకు రైల్వే పరంగా పూర్వ వైభవం తెచ్చేందుకు బిజెపి పెద్దలు కృషి చేయాలని కోరారు పై కార్యక్రమంలో బిజెపి నాయకులు బీవి సత్యం మాధవి కమల రంగారెడ్డి మాల్యాద్రి నూకసాని రాజ్యలక్ష్మి రైల్వే అధికారులు కేబి రాజేంద్రప్రసాద్ రాజేష్ నాజర్ పవన్ కుమార్ మురళిధర్ ఓఎస్ గోవిందరాజులు బృందం తదితరులు పాల్గొన్నారు.

# అర్జెంటీనా టీం ఆడడాన్ని వీక్షించొచ్చు

**విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ :** అర్జెంటీనా జావో, టీమ్ అర్జెంటీనా మ్యాచ్ ఆడడాన్ని, టాటా గ్లూకో ఉత్పత్తిని కొనుగోలు చేసి, అందులో ఉన్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే విజేతగా నిలిచిన వాళ్లకు ప్రత్యక్షంగా వీక్షించవచ్చని, నౌరిష్‌కో బెవరేజెస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ విక్రమ్ గ్రోవర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మ్యాచ్ ప్రచారం అర్జెంటీనా ఫుట్‌బాల్ అసోసియేషన్‌తో టాటా గ్లూకో భాగస్వామ్యాన్ని పొందిందని తెలిపారు. ఈ పోటీలో పాల్గొనడానికి, వినియోగదారులు ఆన్‌లైన్ గేమ్‌ను ఆడవలసి ఉంటుందని తెలిపారు.పోటీ ముగిసే వరకు ప్రతి గంటకు అగ్రశ్రేణి ఆటగాళ్ళు బహుమతులు గెలుపొందవచ్చని తెలిపారు.. ఈ ఏడాది చివర్లో లియోనెల్ మెస్సీ, ఏంజెల్ డి మారియా, జూలియన్ అల్వారెజ్, ఎంజో ఫెర్నాండెజ్ వంటి స్టార్ ప్లేయర్‌లను కలిగి ఉన్న వరల్డ్ ఛాంపియన్స్ టీమ్ అర్జెంటీనా మ్యాచ్ను విజేతలు ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం పొందవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## ముగిసిన వివేక చూడామణిప్రవచనాలు

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :** నెల్లూరు పొగతోటలో ఆదిశంకర ధ్యాన మందిరం నందు జరుగుతున్న ఆధ్యాత్మిక ప్రవచనాలు సందర్భంగా నేడు మూడవ రోజు విశ్రాంత ఆంధ్రోపన్యాసకురాలు డాక్టర్ కప్పర గిరిజా లక్ష్మి శంకర భగవత్పాదులు రచించిన వివేకచూడామణి గ్రంధవిశేషాలనువివరించుచూ ముగింపు ఉపన్యాసంకొనసాగించారు. సభా కార్యక్రమాలను ప్రారంభించుచూ సంస్థ మేనేజర్ చక్రాల వేంకట లక్ష్మీ నరసింహం మేనేజింగ్ ట్రస్టీ చక్రాల ఆనంద్ కుమార్ ని కప్పర గిరిజా లక్ష్మి ని, విశిష్ట అతిథిగా కప్పర హరేంద్ర ప్రసాద్ ని వేదిక మీదకు ఆహ్వానించారు. చక్రాల ఆనంద కుమార్ తన అధ్యక్షోపన్యాసంలో నేడు ఫాల్గుణ శుద్ధ విదియ నాడు శంకర భగవత్పాదులు నర్మద నదీ తీరానగోవింద భగవత్పాదులు నుండి క్రమసన్యాసదీక్ష గైకొనిన శుభదినం అనియు, కావుననే ఈ ప్రవచన కార్యక్రమములు ఏర్పాటు చేశామని తెలిపారుసభాకార్యాక్రమం ముందు విశిష్ట అతిథిని కమిటీ తరపునసత్కరించారు. ఉపన్యాసకురాలైన కప్పరగిరిజా లక్ష్మిని సంస్థ తరపున పుష్పమాల,మెమొంటో, నగదు పురస్కారాల తోను గిరిజా లక్ష్మి దంపతులను సత్కరించారు. గిరిజా లక్ష్మి ముందుగా శ్రీ శ్రీ శ్రీ శంకర భగవత్పాదులు వారి క్రమసన్యాస ఘట్టాన్ని సంక్షిప్తంగా వివరించి వివేక చూడామణి లో మరికొన్ని విశేషాలను, శంకరుల శ్లోకాల భావాలను అరటిపండు వలిచి చేతిలో వుంచి నంత అందంగా పండిత పామర రంజితంగా ప్రసంగించారు. ఈ విశ్వమంతా నిశ్చయంగా బ్రహ్మమేనని అది అనేకంగా వ్యక్తమైనా వున్నది ఒక్కటేనని,అదే పరమాత్మ పరబ్రహ్మ పరంజ్యోతి అనియు అదే అద్వైతం అంటూ అందరికీ అర్థమయ్యే రీతిలో చెప్తూ ఇప్పుడు ఇక్కడ అర్థమైనట్లు వున్నా నిజంగా అర్థం కావటానికి సాధన శ్రద్ధ నమ్మకం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో చక్రాల నాగరత్నకుమారి, సురభి మహాలక్ష్మి,సుభద్రాదేవి,ములుమడి ఉదయ్ కుమార్ శర్మ, చతుర్వేదుల చంద్రశేఖర్ గన్నవరం ప్రభాకర శర్మ తొండపి శ్రీనివాస రావు అన్నవరం సత్యనారాయణ చుండి సాయరామ ప్రసాద్ వంకా శ్రీ హరిప్రసాద్ రావు మల్లవరపులక్ష్మీనరసింహారావు తదితరులుపాల్గొన్నారు.

## బేతనిపేటలో తెలుగుదేశం ఇంటింటా ప్రచారం

**విశాలాంధ్ర-బిట్రగుంట :** బోగోలు మేజర్ పంచాయితీ బేతనిపేటలో మంగళవారం కావలితెలుగుదేశం పార్టీ ఎంఎల్ఏ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి సోదరుడు గోపాల్ రెడ్డి తెలుగుదేశం పార్టీని గెలిపించమని ఇంటింటాప్రచారకార్యక్రమం ప్రారంభించాడు కావలి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే తిరిగి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోనికి రావాల్సిన అవసరంఉందని ఏ గ్రామానికి వెళ్లినా గతతెలుగుదేశం పార్టీహయాంలో చేసినఅభివృద్ధి పనులతప్ప వైకాపాప్రభుత్వం ప్రజలకుఅవసరమైన కనీసమౌలిక వసతులుకూడా కల్పించలేక పోయిందన్నారు పై కార్యక్రమంలో ఆయనవెంట చిలక పార్టీ

వెంకటేశ్వర్లు గనిపినేని నాగరాజు మాధవరావు ఆవుల సురేష్ మల్లిఅరుణమ్మ సంజయ్ తెలుగుదేశం పార్టీకార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఆనం వెంటే మా పయనం

**విశాలాంధ్ర -నెల్లూరు :** మర్రిపాడు మండల పరిది లోని డి సి పల్లి గ్రామ పంచాయతీలోని డి సి పల్లి,కోణసముద్రం ,ఖాన్ సాహెబ్ పేట గ్రామాలకు చెందిన 50మంది ఉమ్మడి రాష్ట్ర ఆర్థికమాజీ మంత్రి వెంకటగిరి శాసన సభ్యులు ఆనం రామనారాయణరెడ్డి ని మంగళవారం కలిసి సంఘీభావం తెలిపారు. మెట్ట ప్రాంతం అభివృద్ధి జరగాలంటే రామనారాయణరెడ్డి వల్లే సాధ్యమని మద్దతు ప్రకటించారు. రానున్న ఎన్నికలలో ఆయన విజయానికి కృషిచేస్తామని పేర్కొన్నారు. పదేళ్లుగా నియోజకవర్గంలో అభివృద్ధిలేదని, అభివృద్ధి చెందాలంటే ఆనం వల్లే సాధ్యమని పేర్కొన్నారు. ఆయన వెంట భీమవరం మాజీ సొసైటీ అధ్యక్షులు ఎర్రమల్లా చిన్నారెడ్డి. వీరారెడ్డి నారాయణరెడ్డి,వెంగల్ రెడ్డి పాల్గొన్నారు.

## వారాహిలకు ఘన స్వాగతం పలికిన జనసేన టీడీపీ బీజేపీ కూటమి నేతలు

**విశాలాంధ్ర-గుడ్లూరు :** రాష్ట్రంలో వైకాపా విముక్త ఆంధ్రప్రదేశ్ ధ్యేయంగా పనిచేస్తున్న పవన్ కల్యాణ్ అండగా కొట్టే ఉదయ్ భాస్కర్ సౌజన్యంతో కొట్టే వారి లక్ష్యం - కొణిదెల వారి విజయం నినాదం తో 25 వారాహిలు రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో కందుకూరు నియోజకవర్గం గుడ్లూరు మండలం లోకి ప్రవేశించిన కొట్టే వారి జనసేన ప్రచార రథాలకు గుడ్లూరు మండలం లో జనసేన టీడీపీ బీజేపీ కూటమి నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం జనసేన టీడీపీ బీజేపీ కూటమి మండల నాయకులు సమిష్టిగా వారి వారి జెండాలు ఊపి బై వాక్ ర్యాలీ గుడ్లూరు లో విజయ యాత్ర కొనసాగించారు. ముందుగా భారీ ర్యాలీ లో భాగంగా జై జనసేన పవన్ కల్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ హోరెత్తే నినాదాలతో గుడ్లూరు లోని మిట్ట పాలెం మీదుగా అంకమ్మ తల్లి గుడి సెంటర్ వడ్డెర పాలెం నడి యాదవ్ బజార్ కమ్మ పాలెం మీదుగా బస్టాండ్ సెంటర్ చేరుకొని ప్రెస్ మీట్ తో ముగింపు పలికారు. ఈసందర్భంగా గుడ్లూరు మండల జనసేన నాయకులు మూలగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ మా కందుకూరు నియోజకవర్గ జనసేన నాయకులు దేవళ్ళ భాస్కర్ రావ్ ఇనకొల్లు శ్రీనివాసులు సూచనలు మేరకు గుడ్లూరు విచ్చేసిన కొట్టే వంశీయులు అయిన శ్రీకాళహస్తికి చెందిన సాయి మచిలీపట్నం కి చెందిన వెంకట్రావు నెల్లూరుకి చెందిన వెంకటేశ్వరరావు,కొట్టే కుటుంబ సభ్యులకు జనసేన ధన్యవాదాలు తెలిపారు.

## రాపూరు మేజర్ పంచాయతీ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీచెసిన డిఎల్ పిఓ

**విశాలాంధ్ర -రాపూరు :** రాపూరు మేజర్ పంచాయతీ కార్యాలయాన్ని మంగళవారం డి పి ఎల్ ఓ శ్రీనివాసరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు పలు రికార్డులను పరిశీలించారు కార్యదర్శికి శ్రీనివాసులకు పలు సూచనలు ఇవ్వడం జరిగింది సిబ్బందితో, కార్మికులతో మాట్లాడారు.

## అంగన్వాడి కేంద్రాలలో పోషణపక్వాడ్ -సిడిపిఓ సునంద

**విశాలాంధ్ర - రాపూరు :** రాపూరు ఐసిడి ఎస్ ప్రాజెక్ట్ పరిదిలో పోషణ పక్వాడ్ కార్యక్రమాలు నిర్వహించడం జరు గుతుందని అందులో బాగంగా రా పూరు మండంలోని రాపూరు మేజర్ పంచాయతీ లోని నవాబ్ పేట,ఇంది రమ్మ కాలని,మిట్టపల్లి లలోని అంగన్ వ్వాడి కెంద్రాలలో మంగళవారం పోషణ పక్వాడ్ కార్యక్రమాలు నిర్వ హించడం జరిగిందని ఈ కార్యక్రమములో ఈ సి సి ఈ డే మిల్లెట్స్ ప్రాముఖ్యత గురించి, న్యూట్రి గార్డెన్స్, కిచెన్ గార్డెనింగ్‌లపై అవగాహన కల్పించడం జరిగిందని సిడిపిఓ సునంద తెలియజెసారు. ఈ కార్యక్రమములో సూపర్ వైజర్‌లు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికాభివృద్ధికి కృషి చేస్తాం : ఎమ్మెల్యే మేకపాటి

**విశాలాంధ్ర-అనంతసాగరం :** మండలంలోని ఆధ్యాత్మికాభివృద్ధి కోసం ఒక దేవాలయ నిర్మాణంకోసం పది లక్షలు మంజూరు చేసేందుకు శ్రీవాణిట్రస్టు తెలపడంతో అనంతసాగరం గ్రామ దేవత మాతమ్మ గుడికి తొలివిడతలో నిర్మాణాలకై మంజూరైన రూ4 లక్షలు తిరుమల తిరుపతి దేవాదాయశాఖ శ్రీవాణి ట్రస్టు కోఆర్డినేటర్ తో కలసి మేకపాటి విక్రమ్ రెడ్డి చేతులమీదగా గుడిసభ్యులకు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సంపూర్ణమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం ఆలయసభ్యులు ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## మానుగుంట అభిమానులు, వైసీపీ నాయకుల ఆత్మీయ సమావేశం

**విశాలాంధ్ర -వలేటివారిపాలెం :** మండల కేంద్రమైన వలేటివారి పాలెం లో మంగళవారం మానుగుంట అభిమానులు వైస్సార్సీపీ నాయకులు ఆత్మీయ సమావేశం జరిగింది. అభిమానులు మహీధర్ రెడ్డి నిర్ణయం కోసం వేచి చూద్దాం అని నిర్ణయించుకున్నారు. వారిలో వైస్సార్సీపీ సీనియర్ నాయకులు, నాయకులు, ప్రజాప్రతి నిధులు ఉన్నారు. వారిలో ఇంటూరి భారతి, హరిబాబు, పొనుగోటి మౌనిక, మహేష్, స్వర్ణ నరసింహం, చౌదబోయిన యానాది, చింతలపూడి రవీంద్ర, వడ్లమూడి నరసయ్య. సర్పంచ్స్ - యాళ్ల సుబ్బరాజ్యం, డేగ వెంకటేశ్వర్లు, ఇరపని సతీష్, చెన్నూబోయిన ఓబులుకొండూ, ప్రగడ వెంకటేశ్వర్లు, అనుమోలు అమరేశ్వరి, వెంకటేశ్వర్లు, మన్నం వెంకగమ్మ, గడ్డం భవాని, పర్రె కనకరత్నం, కొల్లూరి లక్ష్మమ్మ,దాచర్ల శాంతమ్మ , నత్త రజని. ఉప సర్పంచ్- గురిజాల కృష్ణయ్య. మాజీ సర్పంచ్ -ఎర్రమలి మాల్యాద్రి, వరికూటి సంజీవ్ రెడ్డి, బొమ్మల మాలకొండయ్య, ఉన్నాం వెంకటేశ్వర్లు.సీనియర్ నాయకులు -కల్లూరి గోవిందయ్యా, కంచర్ల కోటయ్య, కంచర్ల బాలాజీ, తోకల నరసింగ రావు, మద్దాల

రామారావు, కంచర్ల వేణు, కంచర్ల శ్రీనివాసులు, వడ్లమూడి నరసయ్య, వడ్లమూడి రమేష్, నవ్వులూరి రత్తయ్య, వడ్లమూడి రంగారావు, అతహోటి చెన్నయ్య, వడ్లమూడి సుబ్బారావు, లింగాబత్తిన మాల్యాద్రి, దేవదారి బాబురావు, నవ్వులూరి శ్రీను, మల్లెబోయిన మాల్యాద్రి, దాచర్ల రాఘవ, నల్లమోతు చంద్రమౌళి, ఉన్నాం చిన్నబ్బాయి, చల్లా కృష్ణ రావు,అత్తోట శ్రీను,బొమ్మ వెంకట్రావు, నత్త బాబురావు, వడ్లమూడి శ్రీను, బొచ్చు మాల్యాద్రి, టెంకం కొండల్ రావు, కట్ట హనుమంతు రావు, కాకు వెంకట స్వామి, గుత్త ఆంజనేయులు, దార్ల మాల్యాద్రి, అనుమోలు లక్ష్మి నరసింహం, యాళ్ల శివకుమార్ రెడ్డి, ప్రగాఢ సుధాకర్, దార్ల మాల్యాద్రి తదితరులున్నారు.

## డివైడర్ ఢీకొని కారు బోల్తా..ఒకరికి గాయాలు

**విశాలాంధ్ర-మనుబోలు:** చెన్నై కలకత్తా 16 నెంబర్ జాతీయ రహదారిపై మంగళవారం ఉదయం కారు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో విజయవాడకు చెందిన వెంకట సుబ్బయ్యకు స్వల్ప గాయాలయ్యాయి.కారులో రాజమండ్రి దగ్గర రావులపాలెం నుండి చిన్న అజయ్ కృష్ణారెడ్డి వ్యాపారం నిమిత్తం చెన్నైకి వెళుతున్నారు. మనుబోలు బైపాస్ రోడ్డు వైఎస్ఆర్ బొమ్మ దగ్గరలో కారు లారీని ఓవర్టేక్ చేస్తూ మధ్యలో డివైడర్ పైకి అదుపుతప్పి కారు దూసుకెళ్లింది. అమిత స్పీడుగా వెళుతున్న కారు డివైడర్ ఢీ కొట్టి గాలిలో తిరిగి మూడుసార్లు ఫల్టీ కొట్టింది. కారు స్పీడుకు కారు ఢీకొన్న తీవ్రతకు మధ్యలో సిగ్నల్ లైటు స్తంభం ఢీకొని తునాతనకలుగా విరిగి అటువైపు నెల్లూరు మార్గంలో పడిపోయింది. ఆ సమయంలో నెల్లూరు మార్గంలో ఎలాంటి వాహనం రాక పోవ డంతో పెద్ద ప్రమాదం తప్పింది.కారు ఢీకొని ఫల్టీ కొట్టిన దృశ్యాన్ని కొందరు చూసి బెంబేలు ఎత్తిపోయారు. కారు యజమాని,డ్రైవర్ ఇద్దరు బెల్టు పెట్టుకోవడంతో ప్రమాదం తప్పింది.గాయపడ్డ వెంకటసుబ్బయ్య విజయవాడ బెంజ్ సర్కిల్ వద్ద లిఫ్ట్ అడిగి ఈ కారు ఎక్కాడు.వెంటనే 108 అంబులెన్స్ లో గాయపడిన వారి నిప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ట్రాఫిక్ ఇబ్బందిగా ఉన్న ధ్వంసం అయిన కారును పోలీస్ స్టేషన్ తరలించారు ఎస్ఐ. అజయ్ కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

### ఘనంగా వైసీపీ ఆవిర్భావ సంబరాలు

**విశాలాంధ్ర-రాపూరు:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్థాపించి 13సంవత్సరాలు పూర్తయ్యి14 సంవత్సరలోకి అడుగుపెట్టిన సందర్భంగా సంబరాలు చేసుకున్నారు. రాపూరులోని మండల ప్రజా పరిషత్తు కార్యాలయ ప్రాంగణంలో వెంకటగిరి నియోజక వర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు వైస్సార్సీపీ సీనియర్ నాయకులు రాపూరు మండల ప్రముఖులు ఎఎంసి మాజీ చెర్మన్ పాపకన్ను మధుసూదన్ రెడ్డి ప్రత్యక్ష పర్వేక్షణ లో రాపూరు మండల వైఎస్ఆర్ సిపి అధ్యక్షులు పాపకన్ను దయాకర్ రెడ్డి, మండల జెసిఎస్ ఇంచార్జీ దం దొలు లక్ష్మీనారాయణ రెడ్డి,తిరుపతి పార్లమెంట్ వైఎస్ఆర్ మైనారిటీ జి ల్లా కార్యదర్శి డాక్టర్ ఖాదర్ భాషా ఆధ్వర్యంలో రాపూరు మండల నా యకులతో కలిసి కీర్తిశేషులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సంబరాల్లో రాపూ రు మండల నాయకులు పట్టణ అ ధ్యక్షులు గుండు రాఘవయ్య,కొప్ప ల లీలా మోహన్ రెడ్డి,దుగ్గిరెడ్డి నర సింహరెడ్డి,కెతా సుబ్బారెడ్డి,తానంచ ర్ల కోటీశ్వర రెడ్డి,ఏటూరి బ్రదర్స్ మురళీ రెడ్డి,విజయశేఖర్ రెడ్డి, బండి రత్నాకర్ రెడ్డి, షాదిమంజిర్ చెర్మన్ గౌసపీర్, ఈద్గా కమిటీ చెర్మన్ పఠాన్ బాబు (కోకిలా), అబ్దుల్ గని,మునిప్రసాద్,దాసరి రమణయ్య, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## పైనాపురంలో వైసీపీ ముమ్మర ప్రచారం

**విశాలాంధ్ర-ముత్తుకూరు :** మండలంలోని పైనాపురం పంచాయతీలో వైసిపి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఇంటింటి ప్రచారం మంగళవారం నిర్వహించారు. కరపత్రాలు తీసుకుని ఇంటింటికి వెళ్లి పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలను, ఆయా కుటుంబానికి సంక్షేమ పథకాల వల్ల కలిగిన ప్రయో జనాలను, గ్రామంలో జరిగిన అభివృద్ధిని వారికి తెలియజేస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కావలి విజయ్ కుమార్, ఎంపీటీసీ శివ, సచివాలయ కన్వీనర్ పట్టపు రఘురాం లు మాట్లాడుతూ పార్టీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ నెల్లూరు శివప్రసాద్ ఆదేశాల మేరకు పంచాయతీ పరిధిలో వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషి చేస్తున్నామన్నారు. అందులో భాగంగానే గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని, మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని తిరిగి సర్వేపల్లి లో గెలిపించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు దాసరి అంకయ్య, కావలి వెంకటాద్రి, కావలి వెంకటేశ్వర్లు, పట్టపు నరసింహం తదితరులు పాల్గొన్నారు.

### హైఓల్టేజ్ ట్రాన్స్ ఫారంలు ఎర్పాటు: విద్యుత్ ఎఈ



**విశాలాంధ్ర - రాపూరు :** రాపూరు మెజర్ పంచాయతీలో పంచాయతీ సర్పంచ్ ఉపసర్పంచ్ బత్తిన పట్టాభి రామిరెడ్డి, సెక్రటరి వారి సహకారంతో విద్యుత్ అంతరాయంగా వున్న వీ దులలో పరిశీలించి లో ఓల్టేజ్ వున్న ప్రాంతా ల్లో ట్రాన్స ఫారంలు మార్చ డం,విద్యుత్ సరఫరా అంతరాయం పై పరిశీలించి తగు చర్యలు పంచా యతీ వారిసహకారంతోతీసుకొంటూన్నామని మంగళవారం 3 ప్రాంతల లో కాపు వీధి,కొత్తపేట శ్రీని వాసమహల్ ప్రాంతం,పెద్ద పీర్ల సావిడి ప్రాం తంలో పరిశీలించి, కాపు వీదిలో లో ఓల్టేజ్ వున్న అందువల్ల 100 కెవి ట్రాన్సార్మర్ తొలగించి 160 కె వి ట్రాన్స్ ఫారంలు ఎర్పాటు చెయడం జరుగుతుందని రాపూరు విద్యుత్ ఎ ఈ కార్తీక్ తెలియజెసారు.వీరితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## పేదల పాలిట పెన్నిధిగా మారిన వైసీపీ

**విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :** పార్టీ ఆవిర్భావం నుంచి అండగా నిలిచిన నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరికీ శుభాకాంక్షలు కందుకూరు నియోజకవర్గం సమన్వయకర్త బుర్రా మధుసూదన్ యాదవ్ వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా కందుకూరు పట్టణంలో దివంగత మహానేత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద కందుకూరు నియోజకవర్గం సమన్వయకర్త బుర్రా మధుసూదన్ పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమం అభివృద్ధి పార్టీకి రెండు కళ్ళు గా మారాయి అని అన్నారు. డాక్టర్ వైయస్సార్ పేదల కోసం ఒక్క అడుగు ముందుకు వేస్తే వైయస్సార్ తనయుడు జగన్మోహన్రెడ్డి నాలుగు అడుగులు ముందుకు వేసి పేదల పక్షాన నిలబడినారు అందుకే వైయస్సార్ కాంగ్రెసు పార్టీ పేదలు పాలిట పెన్నిధిగా మారింది. ప్రతి గుండె వైయస్సార్ జెండాను అజెండాగా మార్చుకున్నది అని అన్నారు. కందుకూరు నియోజకవర్గంలో జగనన్న ప్రోద్బలంతో శాసన సభ్యులు మానుగుంట మహిధరరెడ్డి అమలు చేసిన సంక్షేమం అభివృద్ధి బుర్రా మధుసూదన్ యాదవ్ అను నన్ను పార్లమెంటు అభ్యర్థి విజయసాయిరెడ్డి ని గెలిపిస్తాయని ఆశాభావం వ్యక్తంచేశారు. ముందుగా వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అభిమానులు సమక్షంలో భారీ కేక్ ను కటింగ్ చేసి పార్టీ ఆవిర్భావం నుంచి అండగా నిలిచిన నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరికీ పేరు పేరున శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ, జె సి యస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ , రాష్ట్ర నాయకుడు గణేషం గంగిరెడ్డి, జిల్లా నాయకులు డి.సిహెచ్.మాలకొండయ్య, రేణమాల అయ్యన్న, వల్లూరి కోటేశ్వరరావు, కొత్తారాఘవ రెడ్డి, సచివాలయం కన్వీనర్లు తలారి ప్రసన్న కుమారి, నగళ్ళ నారయ్య, షేక్ రహీం, మస్తాన్ వలీ, ఆర్ మహేష్, ఉచ్చులూరి రవీంద్ర,పి. పరిశుద్ధరావు,కొచ్చెర్ల మల్లిఖార్జున,కందగడ్ల వెంకటేశ్వర్లు, హారూన్, యేసోబు,బాబ్ జాన్,డి.ఆదిలక్ష్మి,పి వెంకటేష్, జె.కోటే శ్వరరావు, చుండి ఈశ్వర రావు, మాధవరెడ్డి, సురేష్, షాహుల్ హమీద్, నషీర్,లాజర్, గంధం సన్నీ,టి.ఆదాం ,శివకృష్ణ, రమేష్ యాదవ్ మహిళా నాయకురాలు షేక్ మనీషా బేగం, బిరుదులు సంధ్యారాణి, కామాక్షి వివిధ హెూదాలో వున్న పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగులకు సూచనలు చేసిన ఎంపీడీవో

**విశాలాంధ్ర - అనంత సాగరం :** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలను మండలంలోని లబ్ధిదారులకు అందెటట్లు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లను, కార్యదర్శులను ఎంపీడీవో తాజ్ మసూర్ వేరువేరుగా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేసారు.విధులకు అలసత్వం వహిస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించ్చారు.

### తెట్టు గ్రామంలో పోషణ వారోత్సవాలు

**విశాలాంధ్ర- గుడ్లూరు :** ఉలవపాడు ప్రాజెక్టు పరిధిలోని గుడ్లూరు మండలంలో తెట్టు గ్రామంలో పోషణ, పక్వాడ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. సూపర్వైజర్ కామేశ్వరమ్మ హాజరైన గర్భవతులు, బాలింతలతో మాట్లాడుతూ ప్రసవించిన వెంటనే బిడ్డకు తల్లి పాలు పట్టాలని తెలియజేశారు.పౌష్టిక ఆహారం, చిరుధాన్యాలు, వ్యక్తిగత శుభ్రతను వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయమ్మ, కార్యకర్తలు ఎం.ప్రసన్న, ఎం.అనురాధ, ఏ.కొండమ్మ, సిహెచ్ వరలక్ష్మి పాల్గొన్నారు.

### అంగరంగ వైభవంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**విశాలాంధ్ర-లింగసముద్రం :** మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా మండల కన్వీనర్ పిచ్చపాటి తిరుపతి రెడ్డి పార్టీ జెండాను ఎగుర వేసి, కేక్ కట్ చేసి చాక్లెట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో తిమ్మారెడ్డి పాలెం సర్పంచ్ కేసంరెడ్డి కృష్ణారెడ్డి, ఎర్రరెడ్డి పాలెం సర్పంచ్ దగ్గుపాటి మల్లికార్జున, కో ఆప్షన్ సభ్యులు షేక్ షఫీ, జిల్లా కార్యవర్గ సభ్యులు పూరి మిట్ల శ్రీను, మండల అధికార ప్రతినిధి బట్టర్ శెట్టిరాఘవ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గారపాటి మహేంద్ర, సచి వాలయ కన్వీనర్ ఘనకనపల్లి నారాయణ, ఆర్ఆర్ పాలెం నాయకులు కిలారి సురేంద్ర, వెన్నపూస కొండారెడ్డి , మట్లే వేణు , ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆర్ ఓ ప్లాంట్ బహుకరణ

**విశాలాంధ్ర - ఉలవపాడు :**మండల పరిధిలోని కరేడు పంచాయతీకి చెందిన పెద్ద పల్లెపాలెంలో ఎన్నో దశాబ్దాలుగా నీటి సమస్య ఉన్న నేపథ్యం లో ఇప్పటి వరకు ఒక్కరు కూడా ఆ ప్రాంతం వైపు కన్నెత్తి కూడా చూడలేదు.తీవ్రమైన ఎండలలో ఇంటికో బిందె లెక్కన వాటర్ ట్యాంక్‌ల సహాయం తో నీరు తరలించే వారు. అక్కడ కేవలం గిరిజనులు ఎక్కువ సంఖ్య లో ఉండటం అదికూడా ఆ ప్రాంతం మారు మూల ఉండటంతో వారిని పట్టించుకోలేదు. అయితే మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు,సహాయ సదుపాయాలకు సహాయం అందిస్తున్న హేచరీల వారు సుమారు నాలుగు లక్షల వ్యయం తో నూతన సాంకేతిక కలిగిన ఆర్ ఓ వాటర్ ప్లంట్ ను వైర్బ్యాక్ యానిమల్ హెల్త్ కేర్ ఇండియా సౌజన్యం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వైర్బ్యాక్ రీజనల్ మేనేజర్ ఎంవివి సత్యనారాయణ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పలు హెచరీస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## గ్రావెల్ తరలింపునకు అనుమతివ్వండి

**విశాలాంధ్ర-అనంతసాగరం :** మండల కేంద్రంలోని ట్రాక్టర్ల డ్రైవర్లు, యజమానులు కలిసి సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రావెల్ తోలుకోనుటకు అనుమతి ఇవ్వాలని తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. సీఐటీయూ మండల కార్యదర్శి అన్వర్ బాషా మాట్లడుతూ జగన్నన కాలనీలు మరియూ గృహాలు నిర్మిచుకుంటున్న వారి అవసరాల నిమిత్తం పంచాయితీ పరిధిలోని గ్రావెల్ తోలుకొనుటకు అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఇలాగే కొనసాగితే యజమానులు ఫైనాన్స్ కట్టుకోలేక డ్రైవర్ల కుటుంబ పోషణ కరువై రోడ్డున పడేపరిస్థితి ఏర్పడుతుందని బేస్మెంట్లు కట్టుకున్నాక లెవల్ చేయడానికి మట్టి అవసరాలకు అనుమతులు ఇవ్వాలన్నారు. ఇసుక రీచ్లో జరిగే మాఫియాను అడ్డుకోవాలేకానీ ఇళ్లకు గ్రావెల్ తోలుకొనేవారికి అనుమతి ఇవ్వాలని కోరారు.లేని పక్షంలో ట్రాక్టర్ డ్రైవర్లు,యజమానులతో కలిసి ఆందోళన నిర్వహిస్తమన్నరు. ఈకార్యక్రమంలో డ్రైవర్లు షమీమ్ మస్తాన్ వెంకటేశ్వర్లు రసూల్ ఫయజ్ మరియు ట్రాక్టర్ల యజమానులు పాల్గొన్నారు.

### ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మండలమీట్

**విశాలాంధ్ర- లింగసముద్రం :** ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మండల పరిషత్ సమావేశం కొనసాగింది. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పెన్నా కృష్ణయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ సమావేశంలో గ్రామాల వారీగా అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు ప్రజల సమస్యల పరిష్కారం తదితర అంశాల గురించి సుదీర్ఘంగా చర్చ జరిగింది. ముఖ్యంగా గ్రామాల్లో తాగునీరు పారిశుద్ధ్యం ప్రజల ఆరోగ్యం అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు సమస్యల పరిష్కారం గురించి గ్రామాలలోని ప్రజాప్రతినిధులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు తమ తమ శాఖల పరిధిలోని అన్ని అంశాలను సంపూర్ణంగా వివరించారు కార్యక్రమంలో ఎంపీడీవో శేషబాబు జడ్పిటిసి నళినీ దేవి గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### కాటమ రాజు యువసేన ఆధ్వర్యంలో చలివేంద్ర ప్రారంభం

**విశాలాంధ్ర-గుడ్లూరు :** స్థానిక బస్టాండ్ సెంటర్లో కాటమరాజు యువసేన ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభానికి ముఖ్యఅతిథిగా సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు పాల్గొని చలివేంద్రని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రోజురోజుకు ఎండలు పెరుగుతూ ఉండటంతో రహదారి ప్రయాణికులకు, పాదచారులకు, పనుల నిమిత్తం గుడ్లూరు వచ్చేవారికి దాహార్తిని తీర్చాలని లక్ష్యంతో ఈ చదివేంద్రాన్ని ఏర్పాటు చేయడం మంచి ఆలోచనని, ఏర్పాటు చేసిన కాటమరాజు యువసేన కమిటీని ప్రశసింశించారు. ఇదేవిధంగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాటమరాజు యువసేన, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాలకు అండగా సీఎం జగన్ పథకాలు :ఎమ్మెల్యే మహిధర్‌రెడ్డి

**విశాలాంధ్ర- లింగసముద్రం :** మండల తాసిల్దార్ కార్యాలయం ఆవరణంలో వైయస్ఆర్ చేయూత నగదు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కందుకూరు శాసన సభ్యులు మానుగుంట మహీ దర్ రెడ్డి 1907 మంది మహిళలకు రూ.357.56 కోట్ల చెక్కు లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు ముఖ్యంగా మహిళలకు సంక్షేమ పథకాలు ద్వారా అండగా ఉంటూ నిరంతరం చేయూత అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. కరోనా కష్ట కాలం లో సైతం ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేసిన ముఖ్యమంత్రికి మరల ప్రజలందరూ మద్దతు తెలిపి ముఖ్యమంత్రి చేయాలని పిలుపు ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎపియం సింహాద్రి రావు, శేషుబాబు జడ్పిటిసి నళినీ దేవి, పెన్నా కృష్ణయ్య,మండల సమాఖ్య అధ్యక్షురాలు రమణమ్మ సర్పంచ్ పులి రాఘవులు తదితరులు పోల్గొన్నారు.

## టెన్త్ విద్యార్థులకు ఎన్ఎస్ఆర్ పౌండేషన్ పరీక్షా సామగ్రి పంపిణీ

**విశాలాంధ్ర - మనుబోలు :** ఎన్ఎస్ఆర్ ఫౌం డేషన్ అక్కంపేట ఫౌండర్ మాజీ సర్పంచ్ నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి దాతృత్వంతో స్థానిక బాలుర ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించారు. స్థానిక బాలుర హైస్కూల్లో పేరెంట్స్ కమిటీ సభ్యులు అనమాల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో హెచ్ ఎమ్. డేవిడ్ సమక్షంలో 120 మంది విద్యా ర్థులకు.అట్ట. పెన్ను.స్కేలు.పరీక్షా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఈనెల 18 నుంచి జం గనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో పరీక్షలో బాగా రాసి మండల స్థాయిలో మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం హెచ్ఎం కే డేవిడ్. టీచర్లు ఎం రాదయ్య మురళీధర్ రెడ్డి, బలరామయ్య, కోటేశ్వరరావు, అంజయ్య పాల్గొన్నారు.

## చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవాలి

**విశాలాంధ్ర -ముత్తుకూరు:** చిరుధాన్యాలను ప్రతి ఒక్కరు ఆహారం గా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఇందుకూరుపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రాజలక్ష్మి తెలిపారు.మంగళవారం మండలంలోని బ్రహ్మదేవం పంచాయతీ, గోవిందరెడ్డి పాలెం అంగన్వాడిలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోషణ్ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. గర్భవతులు, బాలింతలు, కిషోర్ బాలికలకు చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన కల్పించారు.మూడు నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ఈసీసీ డే గురించి వివరిం చారు. చిరుధాన్యాలను గర్భవతులకు, బాలింతలకు పౌష్టికా హారంగా కేంద్ర ప్రభుత్వం అంగన్వాడి ద్వారా అందజేస్తుం దన్నారు. గర్భవతులు చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవడం వల్ల ఆరోగ్యవంతమైన పిల్లలు పుట్టే అవకాశం ఉంద న్నారు. అలాగే పిల్లలకు ఇచ్చే బాలామృతం తీసుకోవడం వల్ల వారు ఆరోగ్యంగా పెరిగే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి పెడతా పోలూరు సెక్టార్ సూపర్వైజర్ మంజుల, అంగన్వాడి వర్కర్లు గీతాదేవి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌లు అందజేసిన మంత్రి కాకాణి

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :** ముఖ్యమంత్రిసహాయనిధిద్వారాఉదారంగాఆర్థిక సహాయం మంజూరు చేసి బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకార,మార్కెటింగ్,ఫుడ్ ప్రాసెసింగ్ శాఖమంత్రికాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నెల్లూరు నగరంలోనిక్యాంపు కార్యాలయంలో సర్వేపల్లి నియోజకవర్గానికి చెందిన 25మంది లబ్ధిదారులకు రూ. 40.70 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మతో కలిసి మంత్రి అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకం కింద అనేక వ్యాధులను చేర్చి సమర్థవంతంగా వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని వ్యాధులకు వైద్యం చేయించుకున్న బాధితులు అప్పులపాలైఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఉదారంగా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. ప్రధానంగా వైద్య వ్యవస్థలో సరికొత్త సంస్కరణలకు శ్రీకారం చుట్టినట్లు మంత్రి చెప్పారు. జగనన్న ఆరోగ్య సురక్ష, ఫ్యామిలీ డాక్టర్ విధానం వంటి నూతన వైద్య సంస్క రణలు సత్ఫ లితాలను ఇస్తున్నాయని మంత్రి పేర్కొ న్నారు. పేదల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అన్ని వర్గాలకు అం డగా నిలుస్తున్న సీఎంకు ఈ సంద ర్భంగా మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మలబార్‌లో గోల్డ్ - "మైన్"డైమండ్ షో ప్రారంభం

**విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ :** ప్రపంచంలో అతి పెద్ద జ్యూవెలరీ సంస్థలో ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ తమ నెల్లూరు షోరూములో "మైన్ డైమండ్స్" షోని మంగళవారం ప్రారం భించింది. నెల్లూరు షోరూం లో 12 మార్చి 2024 నుండి 17 మార్చి 2024 వరకు ఈ డైమండ్ "షో కొనసాగుతుందని షోరూం హెడ్ షాహిల్ తెలియజేసారు. ఈ డైమండ్ షోని ముఖ్య అతిధులు గా శ్రేయోభిలాషులు, నులబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రతినిధులు మిన్. నెల్లూరు, లతోఫా, మోడల్స్ - తనూషా, వైష్ణవిల సమ క్షంలో ప్రారంభిం చారు. ఈ సందర్భంగా షాహిల్ మాట్లాడుతూ విని యోగదారులకు 10 న్యాయమైన వాగ్దానాలను అందిస్తుంది. ఖచ్చితమైన తయారీ ధర, రాళ్ల బరువు, నికర బరువు, ఆభర ణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి, ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ వుంటుం దన్నారు. పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగా రానికి 100 శాతం విలువ, బంగారం మార్పిడిపై శూన్య తగ్గింపు వుంటుం దన్నారు. నూరు శాతం బి.ఐ.ఎస్ హాల్ మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన బంగారం, అంతర్జాతీయ ప్రమాణాలకు 28 పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐజిఐ, జిఐఎ ధృవీకరించిన వజ్రాభరణాలు, బైబ్యాక్ గ్యారెంటీ, నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్, జీవితకాల నిర్వహణ, బాధ్యతాయు తమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుం దని తెలిపారు. ఆభరణాల విక్రయ వ్యాపారంలో ఒక ప్రత్యేకత ఏర్పరచు కుంటూ ఇండియా, ఆస్ట్రేలి యా, కెనడా, యూ.కె, యు. ఎస్.ఎ, సింగపూర్, మలేషియా, యు.ఎ.ఇ, ఖతర్, కె.ఎస్.ఎ, ఒమన్, కువైట్, బహ్రెయిన్ దేశాలలో 340 షోరూములకు పైగా విస్తరించుకొని ముందుకు సాగుతుంది అని స్టోర్ హెడ్ షాహిల్ వివరించారు.ఈ కార్యక్రమంలో డిప్యుటీమెనేజర్ శంకర్ మార్కెటింగ్ మేనేజర్ గోకుల్ షోరూం సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటరు అవగాహనా పోస్టర్లు ఆవిష్కరణ

**విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ :** జిల్లా ఎన్నికల అధికారి ఆదేశం మేరకు ఎస్‌విఈఈపీ ప్రోగ్రామ్ - 2024 కార్యక్రమంలో భాగంగా రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్ ఎన్నికల అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు. నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్ లో మంగళవారం జరిగిన ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో "ఓటు వేయడం మన హక్కు, యువత మేల్కొనండి, చైతన్య వంతమైన ప్రజాస్వామ్యం కోసం" వంటి ఓటరు అవగాహన పోస్టర్లను ప్రదర్శించారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన ప్రతి పౌరుడు ఓటును వినియోగించుకునేలా అవగాహన కల్పించే కార్యక్రమాలను విస్తృతం చేయాలని రిటర్నింగ్ అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ శర్మద, ఏ.ఈ.ఆర్.ఓ వెంకటేశ్వర్లు, టి.పి.ఆర్.ఓ ప్రసాద్, ఎన్నికల విభాగం చక్రపాణి పాల్గొన్నారు.

## సైన్స్ ఒలంపియాడ్‌లో సత్తా చాటిన అదాని స్కూల్

**విశాలాంధ్ర-ముత్తుకూరు :** సైన్స్ ఒలింపియాడ్ ఫౌండేషన్ పరీక్షలో సత్తా చాటిన అదాని వరల్డ్ స్కూల్ విద్యార్థులను స్కూల్ ప్రధానోపా ధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహిచు సైన్స్ ఒలింపియాడ్ జాతీయ, అంతర్జా తీయ పరీక్షలలో అదాని వరల్డ్ స్కూల్ మంచి ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ సత్య నారాయణ సిరియాల తెలియజేశారు.ఈ విద్యా సంవత్సరం (2023-24) లో నిర్వ హించిన నేషనల్ సైన్స్ ఒలింపియాడ్(ఎన్ ఎస్ ఓ)లో 48 మంది విద్యార్థుల బంగారు పతకాలను సాధించగా,వీరిలో 22 మంది విద్యార్థులు సెకండ్ లెవల్ ఎగ్జామ్స్ కి సెలెక్ట్ అయ్యారన్నారు. ఆలాగే ఇంటర్నెషనల్ మాథ్స్ ఒలింపియాడ్(ఐఎంఓ)లో 23 మంది విద్యార్థులకు బంగారు పతకాలు రాగా 8 మంది సెకండ్ లెవల్ ఎగ్జామ్స్ కి అర్హత సాధించారని తెలిపారు. ఇంటర్నెషనల్ ఇంగ్లీష్ ఒలింపియాడ్(ఐఈఓ)లో 22 మందికి బంగారు పతకాలు రాగా 11 మంది విద్యార్థులు సెకండ్ లెవెల్ ఎగ్జామ్స్‌కి అర్హత సాధించారన్నారు. ఆలాగే ఇంటర్నెషనల్ జనరల్ నాలెడ్జ్ ఒలింపి యాడ్(ఐజికెఓ )లో 12 మంది విద్యార్థులు బంగారు పతకాలను సాధించారని తెలిపారు. నేషనల్ సైబర్ ఒలింపి యాడ్( ఎన్ సి ఓ)లో 8 మంది విద్యార్థులు బంగారు పతకాలను సాధించారని తెలియ జేసారు. మొత్తంగా 113మంది విద్యార్థులు బంగారు పతకాలను సాధించడం మాకు గర్వ కారణమని తెలియజేసారు. 41 మంది విద్యార్థులు జాతీయ అంతర్జాతీయ ఒలింపియాడ్ సెకండ్ లెవల్‌కు సెలెక్ట్ కావడం ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. ఇంతటి విజ యానికి కారణం మా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు యెక్క కృషి అని తెలియ జేశారు. ప్రతి కాంపిటేషన్‌లో అటు క్రీడలతో పాటుగా, ఇటు చదువులోనూ మా విద్యా ర్థులు విజయాలు సాధించడం మాకు గర్వకారణం, ఎంతో ఆనందంగా ఉందని తెలియ జేసారు. ఉపాధ్యాయులకు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎస్సీఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలపై జరుగుతున్న కుట్రలను ఐక్యంగా తిప్పి కొట్టాలి

**విశాలాంధ్ర-లింగసముద్రం :** సామాజిక న్యాయ పోరాట సమితి ఆధ్వర్యంలో మండల కేంద్రమైన లింగసముద్రంలోని పాత సినిమా హాల్లో జడ నరేష్ అధ్యక్షతన ఎస్సీ ఎస్టీల ఐక్యవేదిక సభ జరిగింది. ఈ సభలో ముఖ్యఅతిథిగా భారత ముక్తి మోర్చ రాష్ట్ర అధ్య క్షులు గడ్డ వెంకట్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఈ దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ ముస్లిం మైనార్టీలపై జరుగుతున్న రాజకీయ ఆర్థిక సామాజిక కుట్రలను ఐక్యమత్యంతో ఎదుర్కోవాలని ఆయన పిలుపునివ్వడం జరిగింది. అందులో భాగంగా కందుకూరు నియోజకవర్గంలో మెజార్టీ ప్రజలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం, మైనార్టీల ఓట్లతో గద్దెనిక్కి ఏళ్ల తరబడి వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్న పాలకులకు రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఎస్సీ ఎస్టీలు బీసీలు ఏకమైతే అందరం కలిసికట్టుగా రాజ్యాధికారం సాధించే దిశగా ప్రయత్నించండని పిలుపునిచ్చారు లింగ సముద్రం మాజీ మండల అధ్యక్షులు పూరి మెట్ల బాలకోటయ్య పిలుపునిచ్చారు. ఎవరికీ ఏ సమస్య వచ్చినా అందరూ ఒకటిగా కలిసి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లింగసముద్రంలోని 16 గ్రామపంచాయతీ నుండి ఎస్సీ ఎస్టీలు విరివిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కన్నుల పండువగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్సవం

**విశాలాంధ్ర - మనుబోలు :** మహాశివరాత్రి సందర్భంగా మనుబోలు గ్రామంలోని చెర్లోపల్లి రైల్వే గేట్ లో సమీపంలో శ్రీ విశ్వనాథ స్వామి సన్నిధిలో జరిగిన శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణో త్సవంలో భాగంగా సోమవారం రాత్రి కన్నుల పండుగగా ఏకాంత సేవ కార్యక్రమం నిర్వహిం చారు. రంగురంగుల విద్యుత్ దీపాల కాంతుల నడుమ, సుం దరంగా అలంకరించిన పూల మండపంలో వేలాది మిఠాయిలు, పండ్లు నైవేద్యంగా సమర్పించి హారతులతోపూజలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా కూచిపూడి నృత్య కళాకారిణి కుమారి సుస్మిత నృత్య ప్రదర్శన ఏర్పాటు చేశారు. గూడూరు పట్టణానికి చెందిన ప్రముఖ

అలంకార నిపుణుడు రాజేంద్ర ఆధ్వర్యంలో స్వామి అమ్మవార్లకు అలంకరణ ఏర్పాటు చేశారు. అర్చకులు శ్రీనివాసులు పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమాలకు ఉభయ దాతలుగా మనుబోలు గ్రామానికి చెందిన గంధళ్ళ కృష్ణయ్య, అన్నపూర్ణమ్మ దంప తులు వ్యవహరించారు. ఆలయ అర్చకులు శ్రీనివాసులను మనుబోలు మండల కేంద్రంలోని బర్త్ కాకుండా చుట్టుప్రక్కల ప్రాంతాల ప్రజలు ప్రశం సలతో ఉన్నారు. అంగరంగ వైభోగంగా శివ పార్వతుల కళ్యాణం మీకు అంత సేవ ఇప్పటి నుండి భక్తి రస కార్యక్రమాలను విజయ వంతం చేసేందుకు తమవంతు కృషి చేస్తున్న శ్రీనివాసుపై ప్రశంసల జల్లు మండల వ్యాప్తంగా కురుస్తుంది. ఈ పూజలలో చుట్టుపక్కల గ్రామాల నుండి వేల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.